
షణ్ముఖ
SHANMUKHAVELUGU
APTEL 16448
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను
ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయుచున్న టిఫిన్ మరియు మినిమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కల్గిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.
Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 236 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 8 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 236 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 8 july 2024 PAGES : 8 PRICE : 5/-



# తట్టల పేరుతో లక్షలు తినేశారు

**టీటీడీ రెవెన్యూలో రాబందుల రాజ్యం**

**తిరుమల అంతటా ఆక్రమణలకు ఆజ్యం**

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, తిరుపతి, జులై 7)**

తిరుమలలో అక్రమాలు తవ్విన కొద్దీ వెలుగు చూస్తున్నాయి. అధర్మ పాలనలో అధికారులు అందిన కాడికి దోచుకున్నారు. ఆ పాపపు పరిపాలన ప్రభావం ఇప్పుడు తిరుమలలో స్పష్టంగా కనిపిస్తోంది. భక్తుల ఇబ్బందులు పట్టించుకోకుండా ఇష్టానుసారం తిరుమల కొండపై అడుగడుగునా తట్టలు వెలిసిపోయాయి. కనీసం యాత్రికులు రోడ్డుపై నడిచే అవకాశం కూడా ఇవ్వకుండా దారికి అడ్డదిడ్డంగా తట్టలు తిష్ట వేశాయి. వైసీపీ అనుచరులకు తిరుమల కొండ ఒక వరంలా తయారయింది. అధికారులు వారందరికీ కోరినచోట కోరినంత స్థలం కేటాయించి తట్టలు (చిన్నపాటి దుకాణం) ఎటువంటి అనుమతులు లేకుండానే కొనసాగించారు. జగన్ పాలన చేపట్టగానే టీటీడీకి ధర్మారెడ్డి అడుగుపెట్టగానే కొండపై దళారులను తరిమేస్తానని, ఆక్రమణలను అనధికారిక తట్టలను తొలగిస్తానని వీర ప్రగల్బాలు పలికారు. పాత అన్నదానం సత్రం వద్ద అప్పటికే కొంతమంది ఆనదికారిక వ్యక్తులు తట్టలు ఏర్పాటు చేసుకొని ఉండడంతో మంది మార్బలంతో వచ్చి వాటిని తొలగించి ఆరంభ సూరత్వాన్ని చూపించారు. ఇక అటు తర్వాత మొత్తం తిరుమల వైసీపీ సానుభూతిపరులతో తట్టలు ఇచ్చి ఎటువంటి లైసెన్సులు లేకుండా ఆక్రమణలకు అనధికారిక వ్యాపారాలకు -మిగతా3లో




# కమిటీ ఏం తేల్చనుంది

**హైదరాబాద్**

మూడు టర్మ్‌ల భేటీలు.. అప్పుడు– ఇప్పుడు.. విభజన సమస్య లే అజెండా.. ఎస్.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలు కొనసాగుతూనే ఉన్నాయి. అప్పట్లో ఏపీ సీఎం చంద్రబాబు– తెలంగాణ సీఎం కేసీఆర్ తొలిసారి భేటీ కాగా.. ఆ తర్వాత.. జగన్– కేసీఆర్ సమావేశ మయ్యారు.. తాజాగా.. చంద్రబాబు– రేవంత్‌రెడ్డి మీట్ అయ్యారు. మూడు సార్లు కూడా విభజన సమస్యలే అజెం డాగా సమావేశాలు నిర్వహించడం.. సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఇంతకీ.. మూడు టర్మ్‌ల భేటీల్లో తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు ఏ మేరకు కొలిక్కి వచ్చాయి?.. తాజా సమావేశంలో సాధించిన పురోగతి ఏంటి?.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి పదేళ్లు గడిచిపోయింది. కానీ.. ఏపీ, తెలంగాణ మధ్య విభజన సమస్యలు మాత్రం కొలిక్కి రాలేదు. దాంతో.. నాటి నుంచి నేటి వరకు తెలుగు రాష్ట్రాల సీఎం సమావేశాలు జరుగుతూనే ఉన్నాయి. 2014– 2019 మధ్య అప్పటి ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నాటి తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ కలిపారు. జూన్ 23, 2015న హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఈ భేటీ జరిగింది. అప్పుడు ఏపీ, తెలంగాణ - మిగతా3లో

# 1995లో పరిపాలనను మళ్ళీ చూపిస్తా



- తెలంగాణలో యువతకు, చదువుకున్న వారికి నాయకత్వం అప్పగిస్తాం
- తెలంగాణ గడ్డపైనే తెలుగుదేశం పార్టీ పుట్టింది
- దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఒకస్థాయికి వచ్చేసింది
- తలసారి ఆదాయంలో తెలంగాణ.. గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర కంటే ముందుంది
- ఏపీలో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి 70 రైళ్లలో తరలి వచ్చారు
- ఏపీలో విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు పరోక్ష కృషి
- నాలుగోసారి సీఎం అయ్యాక తొలిసారి ఎన్టీఆర్ భవనకు వచ్చిన చంద్రబాబు
- కార్యకర్తల సేవలు ఎప్పటికి మరవలేను: సీఎం చంద్రబాబు
- నా కోసం చేసిన ఆందోళనలు చూసి గర్వపడ్డా..: చంద్రబాబు

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు కళ్లు**

**హైదరాబాద్**

నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక నారా చంద్రబాబు నాయుడు తొలిసారి ఎన్టీఆర్ భవన్ కు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టీటీడీపీ క్యాడర్‌తో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1995లో పరిపాలనను మళ్ళీ చూపిస్తానని.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సమస్యలు పరిష్కారం దిశగా చర్చలు ఫలప్రదంగా జరిగాయన్నారు. విభజన వలన కంటే.. జగన్ పాలనతో ఏపీ ఎక్కువ నష్టపోయిందని, ఏపీలో కూటమి రాకపోయి ఉంటే.. తెలంగాణకు ఆంధ్రకు వంద శాతం తేడా ఉండేదన్నారు. తెలంగాణలో యువతకు, చదువుకున్న వారికి నాయకత్వం అప్పగిస్తామని, తెలంగాణ - మిగతా3లో



**కమనీయం, రమణీయం.. జగన్నాథుడి రథోత్సవం**

- కోలాహలం.. జగన్నాథుడి రథయాత్ర
- భక్తులతో నిండిపోయిన పూరీ వీధులు
- ఉత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ రఘుబర్‌దాస్, సీఎం మోహన్ చరణ్ మాంఝి
- 53 ఏళ్ల తరువాత రెండు రోజులపాటు పూరీ జగన్నాథుడి రథయాత్ర

# రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఈ ప్రభుత్వానికి జనసేన శ్రేణులన్నీ వెన్నుదన్నుగా నిలబడాలి
- జనసేన శ్రేణులకు డిప్యూటీ సీఎం పవన్ కీలక సూచనలు
- పార్టీకి చెందిన ఏ ఒక్కరూ ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడవద్దు
- అభివృద్ధి క్షీణ దశకు చేరి, ప్రభుత్వ వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమై ఉన్న స్థితిలో రాష్ట్ర పాలనా పగ్గాలను ఎన్‌డీఏ చేపట్టింది
- పిఠాపురం, భీమవరం నియోజక వర్గాల్లో వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక
- స్థానిక సంస్థలతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం



**అమరావతి**

ప్రభుత్వం, అధికారులపై అనవసరమైన, వివాదస్పదమైన వ్యాఖ్యలు చేయవద్దని జనసేన కేడర్‌కు పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారని ఆ పార్టీ నేత వేములపాటి అజయ్ కుమార్ తెలిపారు. అభివృద్ధి క్షీణ దశకు చేరి, ప్రభుత్వ వ్యవస్థలన్నీ అస్తవ్యస్తమై ఉన్న స్థితిలో రాష్ట్ర పాలనా పగ్గాలను ఎన్‌డీఏ చేపట్టిందని, ఈ ప్రభుత్వానికి జనసేన శ్రేణులన్నీ వెన్ను దన్నుగా నిలబడాలని పవన్ కోరానని ఆయన వెల్లడిం చారు. పార్టీకి చెందిన ఏ ఒక్కరూ ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడవద్దని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం - మిగతా3లో



# ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశం సుగమం

**విజయవాడ**

ఏపీ మంత్రి నారా లోకేశ్ 25 మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తును కాపాడారు. లోకేశ్ చూపిన చొరవతో దివ్యాంగులైన ఆ విద్యార్థులు దేశవ్యాప్తంగా పేరెన్నిక గన్న ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ వంటి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందగలిగారు. ఒక్క జీవోతో నారా లోకేశ్ వారి భవితవ్యాన్ని మార్చివేశారు. పూర్తి వివరాల్లోకెళితే.... ఏపీ ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనల ప్రకారం దివ్యాంగులకు లాంగ్వేజ్ సబ్జెక్ట్‌లు రెండింటిలో ఒకదానికి మినహాయింపు ఉంది. మినహాయింపు పొందిన లాంగ్వేజ్ సబ్జెక్ట్‌తో కలిపి మార్కుల మెమోలో 5 సబ్జెక్టులకు - మిగతా3లో

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com



# 1995లో పరిపాలనను మళ్ళీ చూపిస్తా

-మొదటిపేజీ తరువాయి

గడ్డపైనే తెలుగుదేశం పార్టీ పుట్టిందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఒకస్థాయికి వచ్చేసిందని, తలసారి ఆదాయంలో తెలంగాణ.. గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర కంటే ముందుందన్నారు. తెలంగాణను తర్వాత స్థాయికి తీసుకెళ్ళటానికి ఇక్కడ నాయకులకు అవకాశముందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ఇబ్బందుల నుంచి గట్టెకించే బాధ్యత తనదన్నారు. పక్క రాష్ట్రంతో గొడవలు పెట్టుకుంటే.. అభివృద్ధికి ఇబ్బంది కలుగుతుందన్నారు.

చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం చేసుకుందామని, రెండు రాష్ట్రాల ప్రజల మనోభావాలు తనకు తెలుసునని చంద్రబాబు అన్నారు. విడిపోయిన తర్వాత ఎవరి కుంపటి వారిదేనని, అభివృద్ధి కోసం ఐక్యమత్యంతో పని చేద్దామని సూచించారు. జై తెలంగాణ .. నినాదంతో సీఎం చంద్రబాబు తన ప్రసంగం ముగించారు.

### అధికారం లేకపోయినా తెలంగాణలో కార్యకర్తలు పార్టీని వీడలేదు

అధికారం లేకపోయినా తెలంగాణలో కార్యకర్తలు పార్టీని వీడలేదని, ఏపీలో తన విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు ఎంతో కృషి చేశారని ఆ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై తెదేపాకు పునర్ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు. నాలుగోసారి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు ఆదివారం తొలిసారి వచ్చారు. కార్యకర్తలు, నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యకర్తలు పార్టీకి చేసిన సేవలను ఎప్పటికీ మరవను. ఆత్మీయులను కలిసి అభినందనలు తెలియజేయాలని వచ్చాను. మీ అభిమానం చూస్తుంటే నాకు ఉత్సాహం వస్తుంది. ఏపీలో విజయానికి తెలంగాణ తెదేపా శ్రేణులు పరోక్షంగా కృషి చేశారు. వారందరికీ ధన్యవాదాలు. ఎన్టీఆర్ అనేక పరిపాలనా సంస్కరణలు తీసుకొచ్చారు. సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఆయన. తెలంగాణలో అధికారంలో లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేదు. పార్టీ నుంచి నాయకులు తప్ప



కార్యకర్తలు వెళ్లలేదు. తెలుగుజాతి ఉన్నంతవరకు తెదేపా జెండా రెపరెపలాడుతుంది. సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుని మళ్లీ అధికారంలోకి వచ్చాం. నన్ను జైల్లో పెట్టినపుడు తెదేపా శ్రేణులు చూపించిన చొరవ మరువలేను. ప్రపంచంలోని చాలా దేశాల్లో నా అరెస్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. ఆ సమయంలో గచ్చిబౌలిలో నిర్వహించిన సభను నేను మరిచిపోలేను. హైదరాబాద్‌లో నాకు మద్దతుగా నిర్వహించిన ఆందోళనలను టీవీలో చూసి గర్వపడ్డా. నాలెడ్జి ఎకానమీకి తెదేపా హయాంలో నాంది పలికాం. నా తర్వాత కాంగ్రెస్, భారాస అభివద్ధిని కొనసాగించాయి. విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నాను. దాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారు. ఆయనకు మరోసారి కతజ్ఞతలు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరముంది. తెలుగు భాష, జాతి ప్రయోజనాలను పరిరక్షించుకోవాలి. ఏపీ, తెలంగాణ అభివద్ధే తెదేపా ధ్యేయం. ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువ. ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే సమస్యలు పరిష్కారమవుతాయి. తెలంగాణలో కాంగ్రెస్, ఏపీలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. సిద్ధాంతపరంగా ఆలోచనలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తాం. 2019 తర్వాత ఏపీలో విధ్వంస ప్రభుత్వం వచ్చింది. విభజన కంటే వైకాపా పాలనతో జరిగిన నష్టమే ఎక్కువ. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలు ప్రాచుర్యం పొందాయి. ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి 70 రైళ్లలో ప్రజలు తరలివచ్చారు. రూ.లక్షలు ఖర్చు పెట్టుకుని ఎన్ఆర్ఐలు వచ్చారు. అందరూ ఓటు వేయడంతో ఏపీ ఎన్నికల్లో సునామీ వచ్చింది. గతంలో ఏపీలో ఉన్న భూతాన్ని చూసి కంపెనీలు రాలేదు.

తెలంగాణ గడ్డపై టీడీపీకి పునర్‌వైభవం వస్తుందని, ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు అని అన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుందని, తెలుగు జాతి అనేక సంక్షోభాలు ఎదుర్కొందన్నారు. టీడీపీ కూడా రాజకీయంగా అనేక సంక్షోభాలు ఎదుర్కొందని, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుంటూ టీడీపీ ఎదిగిందన్నారు. తెలంగాణలో అధికారం లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేదని కొనియాడారు. తెలంగాణ టీడీపీ శ్రేణులు ఏపీలో తన విజయానికి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టీడీపీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తల అభిమానం చూస్తుంటే తనకు ఉత్సాహం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

తనను ఏ కారణం లేకుండానే జైలులో పెట్టారని, తన కోసం హైదరాబాద్ వాసులు చేసిన ఆందోళన మరిచిపోలేనని, తనకు మద్దతుగా గచ్చిబౌలిలో నిర్వహించిన సభ మర్చిపోలేనని చంద్రబాబు అన్నారు. తన కోసం చేసిన ఆందోళనలు చూసి గర్వపడ్డానని, తన జన్మధన్యమైందని అనిపించిందని చంద్రబాబు అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరం ఉందని, తెలంగాణ సీఎం రేవంత్‌కు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధే టీడీపీ ధ్యేయమని, తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువన్నారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉంటేనే సమస్యల పరిష్కారం అవుతుందని, తెలుగుజాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

2019 తర్వాత ఏపీలో విధ్వంసం జరిగిందని, విభజన వల్ల జరిగిన నష్టం కంటే..వైసీపీ పాలనలో జరిగిన నష్టమే చాలా ఎక్కువని చంద్రబాబు అన్నారు. ఏపీని గట్టేక్కించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఏపీలో నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికామని, తెలుగువారు గ్లోబల్ నాయకులుగా ఎదగాలని సూచించారు. బ్రిటన్ ఎన్నికల్లో 25 మంది భారతీయులు గెలిచారన్నారు. మోదీ వికసిత్ భారత్‌లో తెలుగు జాతి మొదటిస్థానంలో ఉంటుందని, 2047 నాటికి భారత్ నెంబర్ వన్‌గా ఎదుగుతుందని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కమిటీ ఏం తేల్చనుంది

-మొదటిపేజీ తరువాయి

మధ్య నీళ్లు–నిప్పుగా మారిన నాగార్జునసాగర్ డ్యామ్ విషయంలో చంద్రబాబు, కేసీఆర్‌లను కలిపి చర్చలు సాగేలా చేశారు నరసింహన్. నాడు నాగార్జునసాగర్ జలాల విషయంలో ఏపీ, తెలంగాణ మధ్య తలెత్తిన జల జగడాన్ని తీర్చడానికి అప్పటి గవర్నర్ నరసింహన్ చొరవ తీసుకుని ఆ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

### విభజన సమస్యలపై కేసీఆర్– జగన్ మధ్య చర్చలు

ఇక.. 2019 ఎన్నికల్లో గెలిచాక, తన ప్రమాణ స్వీకారానికి రావాలంటూ ఆనాటి తెలంగాణ సీఎం కేసీఆర్‌ను అప్పటి ఏపీ సీఎం వైఎస్ జగన్ ఆహ్వానించారు. ఆ తర్వాత.. 28 మే, 2019న జగన్ దంపతులు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయనను ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ క్రమంలోనే 2019లో అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్, ఏపీ సీఎం జగన్ మధ్య మొదటిసారి విభజన సమస్యలపై చర్చ జరిగింది. జూన్ 26, 2019న హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి జగన్ వెళ్లగా.. అప్పుడు ఇద్దరి మధ్య విభజన సమస్యలపై చర్చలు జరిగాయి. ఆ తర్వాత రెండోసారి కేసీఆర్‌ని కలిశారు నాటి ఏపీ సీఎం జగన్. రెండు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు, నీటి పంపకాల గురించి చర్చించారు. జనవరి 13, 2020న కూడా హైదరాబాద్‌లో కేసీఆర్ నివాసానికి వెళ్లిన జగన్ నీటి పంపకాలు, గోదావరి జలాల తరలింపుపై కూడా ఇద్దరు నేతల మధ్య చర్చలు జరిగాయి.

### చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ.. ఉన్నతస్థాయి కమిటీ తేల్చకుంటే.. మంత్రులతో మరో కమిటీకి నిర్ణయం

ఇదిలావుంటే.. తాజాగా మరోసారి తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ హైదరాబాద్ వేదికగా జరిగింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఏపీ సీఎం చంద్రబాబు కలిశారు. ఏపీ, తెలంగాణ ప్రజలు ఆసక్తిగా చూసిన ఇద్దరు సీఎంల సమావేశంలో కీలక అంశాలపై చర్చ జరిగింది. సుమారు రెండు గంటల పాటు సాగిన సమావేశంలో విభజన అంశాలతో పాటు.. పదేళ్లుగా చర్చలు జరుగుతున్నా తేలకుండా ఉన్న విభజన సమస్యలపై ఇరు రాష్ట్రాల సీఎంలు చర్చించారు. ప్రధానంగా.. ఏపీ, తెలంగాణ మధ్య వివాదంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెండు వారాల్లో ఈ కమిటీ సమావేశం కానుంది. ఉన్నతస్థాయి కమిటీ భేటీ తర్వాత కూడా సమస్యలు పరిష్కారం కాకుంటే.. మంత్రుల స్థాయిలో మరో కమిటీ ఏర్పాటు చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవడం ఆసక్తిగా మారింది. మొత్తంగా.. ఏపీ, తెలంగాణ సీఎంల మధ్య విభజన సమస్యలే అజెండాగా సాగిన మూడు దఫాల భేటీల్లోనూ క్లారిటీ రాకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మరి.. కమిటీలు ప్రకటించిన నేపథ్యంలో విభజన సమస్యలపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాయో చూడాలి.

## రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-మొదటిపేజీ తరువాయి

చేశారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్న తరుణంలో పార్టీ నియమనిబంధనలను ఉల్లంఘించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీలోని ఎవరు మాట్లాడినా.., అధికారుల పని తీరును బలహీనపరిచే విధంగా లేదా ఆధారాలు లేని ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని పవన్ హెచ్చరించారు" అని వేములపాట అజయ్ కుమార్ వెల్లడించారు.

### పిఠాపురం, భీమవరం నియోజక వర్గాల్లో వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక

రోజురోజుకీ పెరుగుతున్న ఘన, ద్రవ వ్యర్థాల మూలంగా గ్రామాల్లో సైతం పర్యావరణ సమస్యలు, ఆరోగ్యపరమైన ఇబ్బందులు తీవ్రమవుతాయనీ.. శాస్త్రీయ విధానంతో వ్యర్థాల నిర్వహణ చేపట్టేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఇందుకు అనుగుణంగా స్థానిక సంస్థలతో కలసి స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పని చేసే విధంగా ఒక కార్యాచరణ రూపొందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులకు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యాచరణను ప్రత్యేక ప్రణాళిక ద్వారా పిఠాపురం, భీమవరం నియోజకవర్గాల్లో అమలులోకి తీసుకురావాలన్నారు. తమ గ్రామాలను స్వచ్ఛంగా ఉంచుకొనేందుకు ప్రజలను చైతన్యవంతులను చేయడంతోపాటు, ఇంటి నుంచి వచ్చే వ్యర్థాలను పునర్వినియోగంలోకి తీసుకువచ్చే విధానాలను వారికి తెలియచేయాలన్నారు. పర్యావరణంపై మక్కువ ఉన్నవారిని ఏకో వారియర్లుగా ఎంపిక చేసుకొని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. డంపింగ్ యార్డుల సమస్య నగరాలు, పట్టణాల్లోనే కాకుండా మేజర్ పంచాయతీల్లోనూ తలెత్తుతున్న విషయం ఇప్పటికే తన దృష్టికి వచ్చిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. భీమవరం పట్టణానికి సంబంధించిన డంపింగ్ యార్డు సమస్య తీవ్రతను స్వయంగా చూసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అక్కడి అనారోగ్యకర పరిస్థితుల వల్ల పరిసర గ్రామాల వారూ ఇబ్బందిపడుతున్నారనీ, వ్యర్థాల నిర్వహణ, డంపింగ్ యార్డుల విషయంలో పంచాయతీరాజ్, పురపాలక శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. జల వనరులైన నది పరీవాహక ప్రాంతాలు, కాలువలు, చెరువుల వెంబడి చెత్త వేసే విధానాలను ఆపి వేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సమావేశంలో అధికారులు ఈ విషయాన్ని ప్రస్తావించారనీ, జల కాలుష్యం ఏర్పడుతున్నందున జల వనరుల నదులు, కాలువలు, చెరువుల గట్లను చెత్త వేసే కేంద్రాలుగా మార్చవద్దనీ, అదే విధంగా ప్రజలు, వాణిజ్య సంస్థల వాళ్ళు అక్కడ వ్యర్థాలు వేయకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

# ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశం సుగమం

-మొదటిపేజీ తరువాయి

సంబంధించిన మార్కులు ఉంటాయి.

మినహాయింపు పొందిన సబ్జెక్టుకు సంబంధించి సర్టిఫికేట్‌లో ఇంటర్మీడియట్ బోర్డు వారు ఎప్పటినుంచో (EXEMPTION) అని మాత్రమే పేర్కొంటూ సర్టిఫికెట్ జారీ చేస్తున్నారు. అయితే కొన్ని ఐఐటీలు, ఎన్ఐటీల్లో సెకండ్ లాంగ్వేజ్ సబ్జెక్టుకు సంబంధించిన సర్టిఫికెట్‌లో 'E' స్థానంలో నిర్దిష్ట కనీస మార్కులు ఉంటేనే కళాశాలలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తారు. దాంతో, చాలామంది దివ్యాంగులకు ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని ఏపీకి చెందిన కొందరు దివ్యాంగ విద్యార్థులు రాష్ట్ర విద్యాశాఖకు తెలియజేయగా... విద్యాశాఖ స్పందించి E స్థానంలో కనీస మార్కులు 35 అని పేర్కొంటూ ఆ మేరకు వివరాలు పొందుపరిచి తాజా సర్టిఫికెట్లు జారీ చేసింది.

అయితే, పృథ్వీ సత్యదేవ్ అనే దివ్యాంగ విద్యార్థి తాజా సర్టిఫికెట్ ను తీసుకుని మద్రాస్ ఐఐటీలో ప్రవేశం కోసం ఆన్ లైన్ లో సర్టిఫికెట్ అప్ లోడ్ చేయగా, వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి జీవో ఉంటేనే ఈ మార్పు చెల్లుబాటు అవుతుందని మెలికపెట్టారు. ఇదే పరిస్థితి చాలామంది దివ్యాంగ విద్యార్థులకు ఎదురైంది. దాంతో వారిలో కొందరు వాట్సాప్ ద్వారా మంత్రి నారా లోకేశ్ కార్యాలయానికి సమాచారం అందించారు.

అప్పటికి ఆ దివ్యాంగ విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశానికి ఎక్కువ సమయం కూడా లేదు. దాంతో, మెరుపువేగంతో స్పందించిన మంత్రి నారా లోకేశ్... వెంటనే శాఖాపరమైన జీవో జారీ చేసి ఆ విద్యార్థుల భవిష్యత్ దెబ్బతినకుండా కాపాడారు. ఇప్పుడు ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశం పొందిన ఆ దివ్యాంగ విద్యార్థుల ఆనందం అంతా ఇంతా కాదు. రేపు (జులై 8) వారంతా ఉండవల్లి వచ్చి మంత్రి నారా లోకేశ్ ను కలవనున్నారు. తమ భవిష్యత్ ను కాపాడిన లోకేశ్ కు వారంతా కృతజ్ఞతలు తెలియజేయనున్నారు.

### మంత్రి లోకేశ్ చొరవతో జాతీయస్థాయిలో సీట్లు సాధించిన విద్యార్థులు వీరే...

1. ఎం.పృథ్వీ సత్యదేవ్, విజయవాడ – ఐఐటీ, మద్రాస్.
2. ఎన్. స్నేహిత, నెల్లూరు – ఐఐటీ, కాన్పూర్.
3. ఎ.తేజిత చౌదరి, తిరుపతి – ఐఐఐటీ, గౌహతి.
4. పి.నిష్మిత, నెల్లూరు – ఎన్ఐటీ, నాగపూర్.
5. సి.రఘునాథరెడ్డి, విజయవాడ – ఐఐటి, క్యాలికట్.
6. ఎం.మోహన్ నాగమణికంఠ, రాజమండ్రి – ఎన్ఐటి, జలంధర్.
7. బి.విజయరాజు, పామర్రు – ఐఐటి, తిరుపతి.
8. కె.ప్రశాంత్, కర్నూలు – ఎన్ఐటి, సిల్చార్.
10. జి.కృష్ణసాయి సంతోష్, విజయవాడ – ఎన్ఐటి, సూరత్కల్.
11. జి.వంశీకృష్ణ, రాజమండ్రి – ఎన్ఐటి, వరంగల్.
12. వి.వేదచరణ్ రెడ్డి, కర్నూలు – ఐఐటి, మద్రాసు.
13. నాయుడు రక్షిత్, నెల్లూరు –ఎన్ఐటి, నాగాల్యాండ్.
14. ఇ.మహీధర్ రెడ్డి, పెనమలూరు – ఐఐటి, ఇండోర్.
15. డి.మోక్షశ్రీ, అనంతపురం – ఎన్ఐటి, నాగాల్యాండ్.
16. పి.దినేష్, రాజమండ్రి – ఎన్ఐటి, కురుక్షేత్ర.
17. జె.మనోజ్ కుమార్, బి.కోట – ఐఐటి, గోవా.
18. సిహెచ్ శివరామ్, నందిగామ – ఐఐటి, అగర్తల
19. బి.అభిజిత్, విజయవాడ – ఎన్ఐటి, అరుణాచల్ ప్రదేశ్.
20. జి.రాణి, కాకినాడ – ఐఐటి, ఖరగ్ పూర్.
21. కె.గోకుల్ సాయి, గుంటూరు –ఎన్ఐటి, తాడేపల్లిగూడెం.
22. ఎం.అభిలాష్, విజయవాడ – ఐఐటి, తిరుపతి.
23. ఎం.అర్జున్ కుమార్, గుంటూరు – సెకండ్ రౌండ్ కు దరఖాస్తు.
24. ఆర్ఎస్ భరద్వాజ నాయుడు, తాళ్లవలస –ఎన్ఐటి, సిల్చార్.
25. జి.రేష్మిత, ఎనికేపాడు – ఐఐటి, తిరుపతి.

# తట్టల పేరుతో లక్షలు తినేశారు

-మొదటి పేజి తరువాయి

ధర్మారెడ్డి పరోక్షంగా అనుమతులు ఇచ్చేశారు. దీంతో ఇప్పుడు కొండపై వద్దంటే దాదాపు 1300 మంది అనధికారిక తట్టలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ఇవన్నీ స్థానిక డి ఎం బి రోడ్డు, షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణకట్ట, వైకుంఠంకు వెళ్లే దారి, అన్నదానం సత్రం, ఉచిత వసతి సముదాయాలు, స్వామివారి ఆలయం ఎదురుగా ఉన్న వేడి ఆంజనేయస్వామి సన్నిధి పరిసరాలు, అఖిలాండడం పరిసరాలు, మఠాలు ఆశ్రమాలు, నందకం, వకులా నిలయం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ల చుట్టుపక్కల పరిసరాలు, శిలా తోరణం, పాప వినాశనం ఆకాశగంగా, ఇలా అక్కడ ఇక్కడ అని కాదు ఎక్కడపడితే అక్కడ తట్టలు వందలాదిగా తెలిసిపోయాయి. వీటితోపాటు ఒకప్పుడు కేవలం 28 మంది మాత్రమే నడుపుతున్న టీ స్టాల్స్ ఇప్పుడు అడుగడుగునా వందల సంఖ్యలో ఏర్పడ్డాయి. టీటీడీ ఆరోగ్య శాఖ అసలు ఇంతమందికి టీ కాఫీలు అమ్ముకోవడానికి లైసెన్సులు ఎలా మంజూరు చేసిందో, దానికి ప్రామాణికం ఏమిటో ఎవరికి అర్థం కాదు. అసలు ఇంత స్థాయిలో ఇంత సంఖ్యలో కొండపై దుకాణాలు భక్తులకు అవసరమా అనే ప్రశ్నలు అందరిలోనూ రాక మానదు.

### అంతకంటే దారుణమైన నిజం చూస్తే...

ఎక్కడపడితే అక్కడ తిరుమల నిబంధనలను పట్టించుకోకుండా సాక్షాత్తు టీటీడీ రెవెన్యూ అధికారులే దగ్గరుండి వాటిని ఏర్పాటు చేయించారు. ఇలా అనధికారికంగా తట్టలను రెవెన్యూ అధికారులు స్వయంగా ఉండి ఏర్పాటు చేయించేందుకు ఒక్కో అనధికారిక వ్యక్తి నుండి మూడు లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయల వరకు రెవెన్యూ కార్యాలయం లో అధికారులు సిబ్బంది కుమ్మక్కై మామూళ్లు వసూలు చేశారు. ఇలా ఏర్పడిన అక్రమ తట్టలు ఇప్పుడు తిరుమలలో భక్తులకు కనీసం నడిచేందుకు దారి కూడా లేకుండా చేశాయి. తిరుమల ఆలయ అభివృద్ధి కోసం స్థానికంగా నివాసం ఉంటున్న వారందరికీ జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయంగా 1993లో హాఖరు లైసెన్స్ లు కేటాయించిన టిటిడి వాటిని 360 మందికి మాత్రమే పరిమితం చేసింది. మిగిలిన వారికి దుకాణాలు లైసెన్సులు కేటాయించింది. 2002లో అప్పటి జేఈవో బాలసుబ్రమణ్యం స్వయంగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రతి హాకరును క్షుణ్ణంగా పరిశీలించి వారికి లైసెన్సులను రెన్యువల్ చేసారు. వాటి నుండి నేటికీ ప్రతినెలా అద్దెలు వసూలు చేస్తూ ఉన్నారు. వీటికి దుకాణాల తరహాలో రేకుల షెడ్లు నిర్మించుకునేలా అనుమతులు కూడా ఇచ్చారు. ఆఖరి లైసెన్సులు 360, దుకాణాలు 800 దాకా మొత్తం కలిపి 1200 సంఖ్యకు లోపు గానే కొండపై దుకాణాలు, హాఖరు లైసెన్స్ లు ఉండేవి. కానీ నేడు ఇవన్నీ అధికారికంగా ఆఖరు లైసెన్సులు 760, దుకాణాలు 1200 మొత్తం కలిపి 2 వేలకు చేరుకున్నాయి. ఇది కాదని అనధికారికంగా దాదాపు 1000 మంది కి పైగా తట్టలు ఆక్రమణలను నిర్వహించుకుంటున్నారు. ఒకే పేరుతో అనేక చోట్ల కలర్ జిరాక్స్ తో లైసెన్స్ లు చూపించుకుంటూ (తట్టలు) అనధికారిక తట్టలు, వ్యాపారాలు యదేచ్ఛగా కొనసాగుతోంది. తిరుమల కొండ పై ఈ స్థాయిలో అక్రమ దుకాణాలు, తట్టలు పెరిగిపోవడానికి ప్రధానంగా టిటిడి రెవెన్యూ అధికారుల అవినీతే కారణంగా కనిపిస్తోంది. అనధికారికంగా స్థానికేతరులకు కొండపై హాకర్ లైసెన్సుల పేరుతో ఎప్పుడు ఎప్పుడో పాత కాగితాలు ఉంటే తీసుకు రమ్మని చెప్పి వాటిని తెలివిగా బోర్డు తీర్మానాలను అడ్డం పెట్టుకొని ఆ పాత కాయితాలపైనే ఇప్పటిదాకా వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నామని వారి చేత చెప్పించి, అప్పటినుంచి ఇప్పటిదాకా హాకరు లైసెన్స్ లు పేరుతో వేలాది రూపాయలు టీటీడీకి చెల్లించేలా బ్యాంకు రసీదులను సృష్టించి, మళ్లీ వాటిని అధికారులకు ఫైల్



రూపంలో పెట్టి, ఇంత డబ్బు అద్దెలు రూపంలో చెల్లించారు కాబట్టి, సాకు చూపుతూ, వీరంతా అప్పటినుండి హాకరులుగా చెలామణీ అవుతున్నారని, వారి జీవనోపాధి కోసం మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఉన్నతాధికారులను మభ్యపెట్టి వారి హాకర్ లైసెన్సులను క్రమబద్ధీకరించారు. తప్పు అని తెలిసినప్పటికీ రెవెన్యూ సిబ్బంది అక్రమ సంపాదనకు అలవాటు పడి, ఒక విధమైన పకడ్బందీ ప్రణాళికతో అక్రమాలకు అండగా నిలిచి కోట్లాది రూపాయల అక్రమ సంపాదన కోసం అనధికారిక హాకర్లను కొండపై క్రమబద్ధీకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ధార్మిక సంస్థకు కార్యనిర్వహణాధికారిగా గత వైసిపి ప్రభుత్వం అండతో అంతా తాన్కె ఐదేళ్లు పనిచేసిన ఏవి ధర్మారెడ్డి అటు ముఖ్యమంత్రికి విధేయుడు గానే కాకుండా ఇటు తన సామాజిక వర్గానికి కూడా అన్ని విధాలుగా సహకరించారు. పుణ్యక్షేత్రం పవిత్రత, భక్తుల మనోభావాలు మంట కలిసిపోయిన పరవాలేదు కానీ తనను నమ్ముకున్న వారు మాత్రం ఆర్థికంగా భవిష్యత్తులో స్థిరంగా నిలిచిపోయేలా అక్రమ అనుమతులు ఇచ్చేస్తూ అడ్డదిడ్డమైన పరిపాలన సాగించారు. కొండపై భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాల్సిన టిటిడి విజిలెన్స్ విభాగం కూడా రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై చోద్యం చూస్తోంది.

ఎప్పుడైనా ఆరోపణలు, పత్రికలలో వార్తలు వచ్చినప్పుడు టాస్క్ ఫోర్స్ పేరుతో జెన్యూన్‌గా టిటిడి అనుమతితో వ్యాపారాలు చేసుకుంటున్న దుకాణాలు, లైసెన్సులు, హాకరు లైసెన్సులపై పడి దాడులు నిర్వహించి, షాపు కంటే ముందు రెండు అడుగుల స్థలం క్రమించుకున్నారు అంటూ వస్తువులను తొలగించి డ్యూటీ చేశామని అనిపించుకుంటున్నారు. అంతేకానీ అసలు భక్తులకు సమస్యగా తయారైన, అసాంఘిక కార్యక్రమాలకు కారణమవుతున్న, అనధికారిక వ్యాపారాలపై, అక్రమ తట్టలపై వాటి తొలగింపు పై మాత్రం దృష్టి సారించకుండా వెళ్ళిపోతున్నారు. రాజకీయ ఒత్తిడితోనే ఈ విధంగా విజిలెన్స్ విభాగం రెవెన్యూ విభాగం వ్యవహరిస్తోందన్న విషయం బహిరంగ సత్యం. కాగా తాజాగా ఈవో శ్యామలరావు రెవెన్యూ విభాగం పై సమీక్ష జరిపారు. విశ్రాంత అధికారి మల్లికార్జున్ ఎస్టేట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనను అక్కడి నుండి తప్పించి పరకామణి విధుల కోసం నియమించినట్లు తెలుస్తోంది. ఎస్టేట్ అధికారిగా తిరుపతి శ్వేతలో విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి అనే అధికారిణిని నియమించనున్నట్లు టిటిడి వర్గాలు చెబుతున్నాయి.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సేవా కార్యక్రమాలకు మారుపేరు ఆర్యవైశ్యులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 7)

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మిడ్ కాన్ కాన్ఫరెన్స్ ను ఒంగోలు పట్టణం నందు నిర్వహించారు. బైపాస్ రోడ్ లోని సాయి ఐ టి ఏ కన్వెన్షన్ నందు జరిగిన ఈ సమావేశంలో ఐదు రాష్ట్రాల నుంచి వాసవి క్లబ్ ప్రతినిధులు గవర్నర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమావేశానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు మారుపేరు ఆర్యవైశ్యులని కొని ఆడారు, సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్యులు 90% పైగా కూటమి గెలుపు కోసం కృషి చేశారని అన్నారు. వాసవి క్లబ్ బలోపేతం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు రవిచంద్ర, వైస్ ప్రెసిటింగ్ ఇరుకుల రామకృష్ణ, సెక్రటరి డీఆర్‌హెచ్‌ఎస్ నాగభూషణం, శిద్ధ సూర్యప్రకాష్, కనుమర్లపూడి (తరువాయి 4లో...)







# ఇసుక అక్రమ రవాణాపై మొక్కుబడి చర్యలు



### కొరవడిన నిఘా
### అధికారుల ఆదేశాలతో ఒక ట్రక్ ఇసుక లోడ్ పట్టివేత
### రూ.10 వేలు జరిమానా

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జులై 7)

ప్రభుత్వం ఇసుక మాఫియా ముఠాలను, అక్రమ రవాణా చెలామణి అరికట్టాలని ఆదేశాలు ఇస్తున్నా చెవికి ఎక్కని యంత్రాంగ మొక్కుబడిగా చేపడుతున్న చర్యలు విమర్శలకు దారి తీస్తుంది. జిల్లా అడిషనల్ ఎస్పీ, సెబ్ సూపరింటిండెంట్‌ల ఆదేశాలతో స్పందించిన సింగరాయకొండ అధికారులు కొండని తవ్వి ఎలుకను పట్టిన చందంగా కేవలం ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఒక ట్రక్‌ని అదుపులోకి తీసుకోవడం ప్రజలలో చర్చనీయాంశమైంది. నిత్యం పాలేరు నుంచి ఇసుక తరలింపు వాహనాల రద్దీ సాధారణం కాగా ఆదివారం జరుగుమల్లికి చెందిన వ్యక్తులు ట్రాక్టర్ ఎపి 39 టిడి 7770 ద్వారా నాలుగు టన్నుల ఇసుకను తరలిస్తుండగా సెబ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇసుక అక్రమ రవాణా చెలామణి చేస్తూ పట్టుబడ్డ ట్రాక్టర్ మొదటి సారిగా నేరానికి పాల్పడిన కారణంగా వారిపై కేసు నమోదు చేసి, పది వేలు ఫైన్ విధించారు. వసూలు చేసిన ఫైన్ నగదును సెబ్ ఖాతాలో జమ చేశారు. ఈ దాడిలో సింగరాయకొండ సెబ్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు మార్కాపురంలో 'మీ కోసం'




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 7)

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారం మార్కాపురంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నారు. మార్కాపురంలోని కంభం రోడ్డు శ్రీనివాస కల్యాణ మండపంలో నిర్వహించే కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులంతా పాల్గొంటారు. నియోజకవర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టరేట్ నుంచి విడుదల చేసిన ఓ ప్రకటనలో కోరారు. ఒంగోలులో ప్రతి వారం జరిగే ప్రజాసమ స్యల పరిష్కార వేదికకు ద్వితీయ శ్రేణి అధికారులు హాజరవుతారన్నారు.

# గ్రామ పంచాయతీ ఆఫీసులో ఏం జరుగుతుంది ?


### ఎవరి ఆనందం, లాభం కోసం ఎంబుక్‌లు తిస్కరణ?
### గుమాస్తా గదికి సర్పంచ్ రెండవ తాళం ఎందుకు వేశారు?
### గ్రామ పంచాయితీ లో అసలు ఏమి జరుగుతుంది?
### రికార్డ్ తారుమారు కోసమే గుమాస్తా గదికి పంచనామా డ్రామా నా?
### అవినీతి గుట్టు రట్టు
### న్యాయం కోసమే పోలీసులను ఆశ్రయించిన సర్పంచ్
### ఉన్నతాధికారులకు ఫిర్యాదు
### శాఖా పరమైన విచారణతో పాటు ఏసీబీ దర్యాప్తు చేపట్టాలని కోరిన సర్పంచ్ తాటిపర్తి
### సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదుతో సింగరాయకొండ పోలీస్ స్టేషన్‌లో జీడీ ఎంట్రీ
### విచారణ నివేదిక ఉన్నత అధికారుల ఫిర్యాదుతో కేసు నమోదు

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 7)

గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీ, వంటి పనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన పనులు, లెక్కలు బిల్లుల చెల్లింపులు ఎప్పటి కప్పుడు వివాదాస్పదం అవుతున్నాయి. అలాంటి సంఘటనలకు ప్రకాశం జిల్లా సింగరాయకొండ మేజర్ గ్రామ పంచాయితీలో దశాబ్ద కాలంగా చోటు చేసుకుంటూనే ఉంది. ప్రత్యేకించి 4



# గ్రామ పంచాయతీ ఆఫీసులో ఏం జరుగుతుంది ?


గ్రామ పంచాయితీ పరిధిలో సిబ్బంది, అధికారుల చేతి వాటం, ఇంజనీరింగ్ పనుల కి సంబంధించి అధికారుల విచారణలో ఆర్థిక అవకతవకలు వెలుగు చూశాయి. ముగ్గురు గ్రామ పంచాయితీ కార్యదర్శులు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అధికారులు, సిబ్బంది విచారణ లో బయట పడ్డాయి. దానితో శాఖాపరంగా బదిలీ లయితే చేశారు గానీ వారి పై ఎటువంటి రికవరీలు గానీ, క్రిమినల్ చర్యలు గానీ లేక పోవడం తో ఎవరి స్థాయిలో వారు అడ్డంగా ఆర్థిక అవకత వకలకు పాల్పడుతూ వివాదాస్పదం అవుతున్నారు. తాజాగా గ్రామ పంచాయితీ కార్యదర్శి తాత్కాలిక బిల్ కలెక్టర్ ద్వారా వారి మొబైల్‌కి లబ్ది దారుల నుంచి నగదు బదలీ చేయించుకున్న సంఘటన మండల, జిల్లా స్థాయి అధికారులు యంత్రాంగానికి తల నొప్పిగా మారింది. విధి నిర్వహణలో కార్యా లయ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సందర్భంగా బిల్ కలెక్టర్‌ల ద్వారా వారి మొబైల్‌కు డబ్బు వేయించి తిరిగి తన ఖాతాల్లోకి బదిలీ చేయించుకున్న వివాదం ఉన్నత అధికారుల దృష్టికి పోవడం విచారణ చేపట్టడం జరిగింది. ఈ వివాదం ఇలా ఉండగా మరో వైపు శనివారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో వినూత్న సంఘటన చోటు చేసుకుంది. పంచాయితీ కార్యదర్శిపై జరుగుచున్న విచా రణకు సంబంధించి జూనియర్ అసిస్టెంట్ గదిలో కొన్ని ఆధారాలు ఉన్నాయని వాటి కోసం తాళం తెరవవలసి వచ్చింది. గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ గత నాలుగు నెలలుగా విధులకు హాజరు కాకుండా ఉన్నట్లు దాని కారణంగా రికార్డు అవసరం దృష్ట్యా పంచనామా నిర్వహించి, తాళం తెరిచేందుకు పంచాయితీ కార్యదర్శి పోలీస్, మండల అధికారులకు విన్నపం చేశాడు. ఈ సమాచారం తెలుసుకున్న గ్రామ పంచాయితీ సర్పంచ్ హుటాహుటిన పంచాయితీ కార్యాలయానికి చేరుకుని గ్రామ పంచాయితీ కార్యదర్శికు కూడా సమాచారం ఇవ్వకుండా జూనియర్ అసిస్టెంట్ గది తాళం తెరిచేందుకు కార్యదర్శిపై జరిగే విచారణకు సంబంధ లేదని కేవలం ఒక పథకం ప్రకారం గతంలో బిల్లులు మంజూరు కాకుండా ఉన్న కొన్ని ముఖ్యమైన ఎం బుక్స్, ఇతర ముఖ్య మైన రికార్డు తస్కరించేందుకు జరుగుచున్న కుట్రకి తెరలేపడంలో భాగంగా చేసే ప్రయత్నానికి అడ్డుకట్ట వేస్తూ జూనియర్ అసిస్టెంట్ గదికి వేసిన తాళం పై సర్పంచ్ మరో తాళం వేయడం తో అసలు ఇక్కడ ఏమీ జరుగుతుంది అనే చర్చ జరుగుతుంది. ఇదిలా వుండగా గత కొంత కాలంగా కార్యాలయ విధులకు హాజరు కాకుండా ఉన్న జూనియర్ అసిస్టెంట్ ఇటీవల ఎవరు లేని సమయం లో కార్యాలయానికి వచ్చి గతానికి చెందిన కొన్ని రికార్డులు, ఎం బుక్ లను తీసుకు వెళ్లి తన పురమాయించిన వారికి ఇచ్చినట్లు సమాచారం ఉందని సర్పంచ్ ఆగ్రహంగా ఉన్నారు. గ్రామ పంచాయతీ లో చోటు చేసుకున్న అవినీతి, అవినీతి కి పాల్పడ్డ వారి నిగ్గు తేల్చడానికి గత విచారణ, అనంతరం చోటు చేసుకున్న సంఘటనలు, అవినీతి పై అవినీతి నిరోధక శాఖ అధికారులతో పాటు, ఉన్నత అధికారుల తో సమగ్ర విచారణ జరిపి అవినీతి పరులు ఆట కట్టించాలని, నిజానిజాలు ప్రజలకు తెలియ జెయ్యాలని ఉన్నత అధికారులను సర్పంచ్ లిఖిత పూర్వకం ఫిర్యాదులో కోరినట్లు తెలుస్తుంది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెలుగు చూసిన అక్రమాలు, సంఘటన ల పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సింగరాయకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అయితే శాఖాపరమైన విచారణ నివేదిక తో పాటు అధికారుల నుండి వచ్చే ఆదేశాల మేరకు పోలీస్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అప్పటి వరకు సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదు పై చర్యలు ఉంటాయని పోలీస్ లు తెలుపుచున్నారు. ఈ సంఘటన పై సింగరాయకొండ పోలీస్ స్టేషన్‌లో జనరల్ డైరీ లో సర్పంచ్ ఇచ్చిన ఫిర్యాదు ను నమోదు చేయడం మాత్రమే జరిగిందని పోలీస్ అధికారులు వెల్లడించారు.

## గాడి తప్పిన కనిగిరి 9వ సచివాలయ వ్యవస్థ

### సమయపాలన పాటించని అధికారులు

### ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 7)**

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అన్ని రకాల సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగిందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలోని 9వ సచివాలయాన్ని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ తనిఖీల్లో మధ్యాహ్నం సుమారు రెండు గంటల 30 నిమిషాలకు అడ్మిన్ సుప్రియ తప్ప మిగతా సిబ్బంది ఎవరు అందుబాటు లేకపోవడం చూసి అవాక్కైపోయారు. మిగతా వివిధ శాఖ అధికారులు ఎక్కడ? అని అడ్మిన్‌ను ప్రశ్నించగా సమాధానం లేక పోయిది. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎంతో ఖర్చు పెట్టి సచివాలయం ఏర్పాటు చేసి ప్రతి శాఖకు ఒక అధికారిని నియమించి ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం లేకుండా మరియు అవినీతికి తావు లేకుండా పనిచేసేందుకే సచివాలయం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుండా ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రభుత్వ పథకాలలో జాప్యం జరిపే అధికారులను గుర్తించి జిల్లా ఉన్నత అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆగ్రహ వ్యక్తం చేశారు.

## టీడీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల






**(షణ్ముఖ వెలుగు, అర్ధవీడు, జులై 7)**

మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో 25 ఏళ్ళ చరిత్రను తిరగరాస్తూ ఘన విజయం సాధించిన అశోక్ రెడ్డికి, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాల శాలువాలు వేసి ఘన స్వాగతం పలికారు. అభిమానుల మధ్య కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా విజయంలో ప్రతి కార్యకర్త కష్టం ఉందన్నారు. గతంలో ఏ విధంగా అయితే గ్రామాల్లో అభివృద్ధి చేశానో అంతకు మించిన అభివృద్ధిని చేస్తానని, తన విజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.

## సేవా కార్యక్రమాలకు మారుపేరు ఆర్యవైశ్యులు






హరిప్రసాద్, చాలా ప్రకాష్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, సత్యనారాయణ, వీ205 ఏ మాజీ గవర్నర్ పద్మజ, సురేష్ బాబు, కనుమర్లపూడి హరి ప్రసాద్, బ్రహ్మానందం, అయిరావేణు, చలువాది బాల సుబ్రహ్మణ్యం, కాకమ్మ, మళ్ళి, శ్రీను, సాయి, అనిల్, నాగరాజు, సత్యం, తాత ప్రసాద్, ఆత్మకూరు బ్రహ్మయ్యలతో పాటు ఐదు రాష్ట్రాల నుంచి విచ్చేసిన వాసవి క్లబ్ ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

## వాహనదారులకు అవగాహన




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 7)**

ఒంగోలు నగరంలో ట్రాఫిక్ పోలీసులు టు వీలర్ వాహనాలతో శబ్దాలు చేసుకుంటూ వెళుతున్న వాహనదారులను ఆపి అలాగే బుల్లెట్లకు ఎక్కువ శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించి శబ్దాలు చేయటం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఉద్దేశంతో వాహనదారులకు మంగమూరు రోడ్డులో అవగాహన కల్పించారు. అలా శబ్దాలు చేయటం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అవేర్నెస్ కల్పించారు. అలాంటి వాహనాలను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎక్కువ శబ్దాలు వచ్చే సైలెన్సర్‌ను తీసివేయాలని తెలిపారు.




## నేడు వైయస్సార్ 75వ జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, పెద్ద దోర్నాల, జులై 7)**

మండలంలోని నటరాజ్ సెంటర్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు దోర్నాల వైసిపి మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు, అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

# జులై 10న దేశవ్యాప్త డిమాండ్స్ డేని జయప్రదం చేయండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 7)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జులై 10న దేశవ్యాప్త డిమాండ్స్ డేలో భాగంగా జిల్లాలో మండల కేంద్రాల్లో ధర్నా, నిరసనలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాలం సుబ్బారావు,యం.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బిజెపి నాయకత్వంలోని యన్.డి.ఎ.ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు అమలుకుపూనుకొంటుందన్నారు. లేబర్ కోడ్స్ అమలైతే కార్మికులు బేరసారాలాడే హక్కులను కోల్పోయి యజమానుల క్రింద బానిసలుగా పనిచేయాల్సి వస్తుందన్నారు. పి.యఫ్.సకాలంలో చెల్లించకుంటే యజమానులపై విధించే పెనాల్టీని 25 శాతం నుండి 5శాతంకి తగ్గించి తన కార్పోరేట్ ప్రభుభక్తిని చాటుకుందన్నారు. ఫలితంగా కార్మికులు పి.యఫ్.కి తిలోదకాలిస్తుందన్నారు. స్కీంవర్కర్లకి కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించలేదన్నారు. సిపియస్ రద్దుచేసి ఒపియస్ అమలు చేయకుండా రాష్ట్రాల మీదకు నెట్టి చోద్యం చూస్తుందన్నారు. మరోకవైపు రాష్ట్రంలో టిడిపి నాయకత్వంలోని ప్రభుత్వం ఎన్నికలలో కార్మికులు ఉద్యోగులు కిచ్చిన హామీలు అమలు చేయకుండా ఉన్న ఉద్యోగాలను ఊడబెరికే ప్రయత్నాలను ముమ్మరం చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, స్కూల్ స్వీపర్స్,వి.ఓ.ఎ., ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశా, మున్సిపల్, అంగన్‌వాడీ కాంట్రాక్ట్ ఉద్యోగులను మానుకోమని ఒత్తిడులు చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీలకు ఇచ్చిన ప్రమోషన్స్ వెనక్కు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులుపై ప్రజాప్రతినిధులు ఒత్తిడితెస్తున్నారన్నారు. 3నెలల నుండి 17నెలల వరకు క్లాప్ మిత్ర,ప్రకృతి వ్యవసాయం,సమగ్ర శిక్ష ఉద్యోగులకు జీతాలురాకుంటే తగిన చర్యలు తీసుకోవటంలేదన్నారు. స్కీం వర్కర్లకు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉధ్యోగ భద్రత కల్పించాలన్నారు. పై సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని డిమాండ్ చేస్తూ జులై 10న జిల్లాలో జరిగే ధర్నా,నిరసనలలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు.

# వాసవి క్లబ్‌కు తన సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి

## మాజీ మంత్రి శిద్దా రాఘవరావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 7)

ఒంగోలులోని సాయి ఐటీఏ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ కార్యక్రంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఒక నిబద్ధతతో కూడిన సంస్థ అని, వాసవి క్లబ్ ద్వారా దేశవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. వాసవి క్లబ్ ద్వారా ఇంకా మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు. వాసవి క్లబ్‌కు తన సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. అనంతరం శిద్దా రాఘవరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవిచంద్ర, ఉపాధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి శిద్దా సూర్య ప్రకాశరావు, 1200 క్లబ్బులు అధ్యక్షులు 5 రాష్ట్రముల నుంచి పాల్గొన్నారు.


# దోమల ఉత్పత్తి కేంద్రాలుగా వార్డులు

## – దోమల పై దండయాత్ర చేసే దిశగా
## – ప్రభుత్వం అడుగులు అంటూ ఆర్భాటం
## – ప్రచార ఆర్బాటం తప్ప ఆచరణ శూన్యం
## – మార్కాపురం పట్టణంలో ఇదీ దుస్థితి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 7)

పట్టణంలో వార్డు అపరిశుభ్రంగా తయారయ్యాయి. దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. ప్రజారోగ్యం మెరుగు కోసం పెద్దపీట వేస్తున్నాం.. దోమలపై దండయాత్ర చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందంటూ పాలక పెద్దలు ప్రచార ఆర్బాటం చేస్తున్నారు తప్ప ఆచరణలో మాత్రం అడుగు ముందుకు పడటం లేదు. పట్టణం కంపు కొడుతున్నా పురపాలక సంఘాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. కేవలం పెత్తనం చేసేందుకే ప్రాధాన్యమిస్తున్న పాలక వర్గాలు ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయి. ప్రస్తుతం విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలోనూ అధికారులు కనీస చర్యలు తీసుకోవడం లేదు. ఫాగింగ్, ఆయిల్ స్ప్రే, బ్లీచింగ్ చేయడం లేదు. ఖాళీ స్థలాల్లో నీరు నిలవడంతో పాటు కాలువల్లో మురుగు కదలడం లేదు. మొత్తంగా పరిస్థితి అధ్వానంగా ఉన్నా అధికార యంత్రాంగానికి దోమ కుట్టినట్టు కూడా లేదు. ఎక్కడి మురుగు అక్కడే ఉంది. రోడ్డు పక్కన చెత్తా చెదారం ఉన్నా కనీస స్పందన లేని యంత్రాంగం అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్కాపురంలో పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. దాదాపు లక్ష జనాభా ఉన్న పట్టణంలో గత అయిదేళ్ల కాలంలో కాలువల విస్తరణపై కనీస దృష్టి సారించలేదు. ఉన్నవాటి నిర్వహణా సరిగా లేక ఎక్కడికక్కడ పూడిపో యాయి. మున్సిపాలిటీ కార్యాలయం సమీప వీదుల్లోనే పరిస్థితి దారుణంగా ఉంది. పంచాయతీరాజ్ కార్యాలయం, కూరగాయల మార్కెట్, తర్లుపాడు రోడ్డు, కొండేపల్లి వెళ్లే రోడ్లు, విజయ టాకీస్ పరిసరాల గురించి చెప్పనవసరం లేదు. ఓ మోస్తరు వర్షం పడినా ఆయా ప్రాంతాలవారు చుక్కలు చూడాల్సి వస్తోంది. చెత్త తరలింపు సరిగా లేకపోవడమూ సమస్యగా మారింది. అవసరమైన చోట కుండీలు ఏర్పాటు చేయకపోవడం... ఉన్న చోటా వాటిని సరిగా తరలించకపోవడంతో ఎక్కడి కక్కడ వ్యర్థాలు పేరుకుపోయి చివరకు కాలువల్లోకే చేరుతున్నాయి. మున్సిపల్ కార్యాలయం ఎదురు కూరగాయల మార్కెట్ ఉన్నది. దీని పక్కనుంచే కూరగాయల మార్కెట్లోకి, ఇతర గృహాలకు వెళ్లే రోడ్డు ఉన్నది. ఈ రోడ్డు గొందికి పక్కన వ్యాపారులు కూరగాయల వ్యర్థాలను రోడ్డు పక్కన పడేవేస్తున్నారు. వీటిని తినేందుకు పందులు, ఆవులు, కుక్కలు అక్కడికి చేరుతున్నాయి. దీనితో పరిసరాలన్నీ అపరిశుద్ధంగా మారుతున్నాయి. ఈ రోడ్డులో ముక్కు మూసుకుని కూడా వెళ్లలేని పరిస్థితి కనిపిస్తుంది. అదేవిధంగా కొండే పల్లి వెళ్లే రహదారిలో విద్యుత్ ట్రాన్స్ఫారం పక్కన కుప్పలు కుప్పలు చెత్తాచెదారం వేయడం అక్కడికి ఆవులు, పందులు విపరీతంగా చేరుకొని చెత్తాచెదారాన్ని రోడ్డుపైకి తీసుకురావడం జరుగుతున్నది. మున్సిపల్ చైర్మన్ నివాసం ఉంటున్న ఇంటి పక్కనా సైడ్ కాలవలో చెత్తా చెదారం తో మురికి తో నిలువ ఉన్న కాలువ దుస్థితి. పదో వార్డు విజయ టాకీస్ హాలు పక్కన రోడ్డుపై నిత్యం అనేక వాహనాలతో వెళ్ళు రహదారిపై నడిరోడ్డు మీదకు చెత్తాచెదారం ఉండటంతో ఆ ప్రాంత ప్రజలు అనేక వ్యాధులకు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని మురికి నీటి కాలువలను శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



# మందకృష్ణ మాదిగ కి ఎప్పటికి రుణపడి ఉంటాం

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జులై 7)

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల కష్టాల ఇబ్బందులను ఎరిగి వారికి ఏ రకమైన పెన్షన్‌ను అందజేస్తే బాగుంటుందని ఆలోచన చేసి ఎన్నికల ముందు నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆయనతో చర్చించి దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ అందజేయాలని మంద కృష్ణ మాదిగ కోరారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు గెలిచిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకి ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగుదేశంపార్టీ నాయకులు సోమవరపు హజరత్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ పుట్టినరోజు పురస్కరించుకొని వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా సోమవరపు హజరత్ మాట్లాడుతూ దివ్యాంగులు గత ప్రభుత్వంలో మూడు వేల రూపాయల పెన్షన్ ఇవ్వడం జరిగితే మంద కృష్ణ మాదిగ ఆ విషయంపై అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి దివ్యాంగులకు రూ.3,000 నుండి రూ.6,000 పెన్షన్ ఇవ్వాలని కోరడంతో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ.3,000 పెన్షన్ రూ.6,000 చేసి దివ్యాంగులకు అందజేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. టిడిపి కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగుల ద్వారా వారి ఇంటింటికి చేరవేయడం జరిగిందని తెలిపారు. ఇచ్చిన మాట నిలుపుకున్న చంద్రబాబు నాయుడు, మంద కృష్ణ మాదిగల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బూత్ కన్వీనర్ ఎర్రబల్లి బాబు, ఎమ్మార్పీఎస్ నాయకురాలు గంగపట్ల లక్ష్మమ్మ, కాకమురి జయరామయ్య, ఆత్మకూరు వెంకట కృష్ణయ్య, సుబ్బ రాయుడు, తిరుపతయ్య, పెంచలరావు, దివ్యాంగులు, మహిళలు పాల్గొన్నారు.

# మెరుగైన విద్య, వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## చిన్నపాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జులై 7)

మెరుగైన విద్య, వైద్యం అందించడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని చిన్నపాండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఎమ్మెల్యే హాజరు పట్టిని పరిశీలించి విధులకు హాజరు కాని వారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో మందులు పంపిణీ, వసతులపై రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఇచ్చిన సమాచారం మేరకు తిరుపతి జిల్లా మెడికల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందించాలన్నారు. అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇక పై తాను వివిధ కార్యక్రమాలకు వెళ్లే సమయంలో స్థానికంగా ఉన్న పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను



ఆకస్మికంగా తనిఖీ చేస్తానన్నారు. గ్రామీణ పేద ప్రజలకు మెరుగైన విద్య, వైద్యాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ఎక్కడైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సీ వైద్యాధికారులు, ప్రజా ప్రతినిధులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దామచర్లను కలిసిన అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘం సభ్యులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 7)

అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘం సభ్యులు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర టెక్నికల్ ఇంచార్జ్ లంకా ప్రసన్న కుమార్, జిల్లా అధ్యక్షులు రామరాజు మల్లికార్జున రావు ఆధ్వర్యంలో పాలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల్లో బ్రాహ్మణ సంక్షేమానికి తెలిపిన విధంగా కృషి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరగా దానికి ఎమ్మెల్యే జనార్ధన్ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఈనెల కడప జిల్లా గండి క్షేత్రంలో జరగనున్న విద్వత్ సభలు – శ్రీగురు పురస్కారాలకు ఆహ్వానించగా వీలు చూసుకొని రావడానికి ప్రయత్నిస్తామన్నారు. కార్యక్రమంలో ఎబిబిఎం కార్యవర్గం, సభ్యులు, బ్రాహ్మణ సేవా సంక్షేమ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి బ్రాహ్మణులంతా ఏకం కావాలి



బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు
ఎన్ వెంకట్రామరాజు









**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 7)**

సమస్యల పరిష్కారానికి బ్రాహ్మణులంతా ఏకతాటిపై నిలిచి సమస్యలు పరిష్కరించేందుకు ఏకం కావాలని బ్రాహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన ఉన్న డి ఎస్ ఆర్ కళ్యాణమండపంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకట్రామరాజు బ్రాహ్మణులకు ఉన్న వివిధ సమస్యలు పరిష్కారం కావాలంటే బ్రాహ్మణులంతా ఏకం కావాలని ఆయన అన్నారు. అప్పుడే సమస్యకు పరిష్కారం కుదురుతోందని అన్నారు. అందుకోసమే బ్రాహ్మణ సేవా సంఘాల సమితి ఏర్పడిందని అన్నారు. ఈ సమితి జిల్లాలోని అనేక సంక్షేమ కార్యక్రమాచేపట్టడం జరుగుతుందని అన్నారు. గతంలో కూడా నెల్లూరు బ్రాహ్మణ సేవా సమితి ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిపేద బ్రాహ్మణులను ఆదుకోవడం జరిగిందని అన్నారు.మాజీ కార్పొరేటర్ భువనేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ తాను కార్పొరేటర్ గా ఉన్న సమయంలో ఇప్పుడు కూడా నిరుపేద బ్రాహ్మణులకు ఎన్నో కార్యక్రమాలుచేపడుతున్నానని అన్నారు. కార్పొరేటర్గా ఉన్న సమయంలో అధికారులతో సంప్రదించి బ్రాహ్మణులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో అనేక కార్యక్రమాలు చేపడుతామని చెప్పడం జరిగిందని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. నెల్లూరు పట్టణంలో 20వేల బ్రాహ్మణ ఓట్లు ఉన్నాయని వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బ్రాహ్మణుల సత్తా ఎనిమిది డివిజన్లో గెలిచేందుకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. పాల్గొన్న ఆర్డీవో మలోల మాట్లాడుతూ ఆర్డీవోగా ఏ జిల్లాలో పనిచేసిన బ్రాహ్మణులకు తన వంతు సహాయ, సహకారాలు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా నెల్లూరులో కూడా తమ వంతు బ్రాహ్మణులకు సహాయం చేసేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నాను. ఎవరైనా నిరుపేదల వచ్చి నేరుగా కలిస్తే వారి సమస్యను అర్జీ ద్వారా తెలిపితే సహాయ సహకారాలు అందిస్తానని సభాముఖంగా తెలియజేశారు. నూతన అధ్యక్షులుగా గుడ్లదొన వాసుదేవరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆయనతో కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని బ్రాహ్మణులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జులై 7)**

మర్రిపూడి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం వేడుకలుఘనంగా నిర్వహించారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 7వ తేదీ మాదిగ ఆత్మగౌరవ దినంగా పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. మండలంలో ప్రధాన గ్రామాలైన మర్రిపూడి జువ్విగుంట వేమవరం చిమట శివరాయిని పేట గ్రామాల్లో మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు ఆయా గ్రామాల్లో కేకును కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. మరి కొన్ని గ్రామాల్లో జెండాను అవిస్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జర్నలిస్టు ఫారమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గం ఎంఈఎఫ్ కన్వీనర్ బేతపూడి కిషోర్ మాదిగ, మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మోఇడి బసవయ్య మాదిగ, ఎంఎస్పి అధ్యక్షులు కిన్నెర కిషోర్ మాదిగ, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, ఎస్సీ విభాగం నాయకులు గురిజాల రాజు, గురిజాల ప్రసాద్, ఎంఎల్ఎఫ్ అధ్యక్షులు బూదాల దాసు మాదిగ, మాజీ మాదిగ విద్యార్థి సంఘం నాయకులు పాడిబండ్ల రమేష్ మాదిగ, సింహాద్రి జై రావు మాదిగ, గురిజాల నాగయ్య, ఉచ్చూరి ఇజ్రాయిల్, ఇస్సాకు, బాలకోటయ్య, సుగుణరావు, జేమ్స్, ఆదాము, యేసు, కొండ్రు జాన్, కొండ్రు హానోక్, కొండ్రు అంబయ్య, మంద ఆనంద్, ఉచ్చూరి దావీదు, చిలక బాబురావు, గురిజాల రమేష్, గురిజాల విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.




# బారాషాహిద్ దర్గాను సందర్శించిన జనసేన నాయకులు కిషోర్ గునుకుల

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 7)



మున్సిపల్శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, జనసేన సీనియర్ నాయకులు అజీజ్ భాయ్ ఆధ్వర్యాన ఐదు సంవత్సరాలకు పూర్వం ఆగిన అభివృద్ధి పనులు తిరిగి ప్రారంభించిన మన నాయకులకు అభినందనలు తెలిపారు. లేనితనాన్ని నివారించే పాజిటివ్ పండుగ ఈ రొట్టెల పండగ సోదర భావంతో అందరూ కలిసి చేసుకునే పండుగను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యానికి గురి కాకుండా అన్ని రకాల వస్తువులు ఏర్పాటు చేస్తున్నారు. కుల, మతాలు మరిచి సర్వమత సమ్మేళనంగా జరుగు ప్రపంచ స్థాయి పండుగను పార్టీలకతీతంగా ఏ రాజకీయ రంగు కనపడకుండా ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దుతున్నారు. అంటూ ప్రశంసించారు. ఈ పండుగ నెల్లూరుకి తలమానికం ప్రతి ఒక్కరూ మన ప్రజా ప్రతినిధులకు సహకరించి బయట ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు పండుగ అంటే ఈ విధంగా ఉండాలని విధంగా సహకరించాలని కోరారు. దశాబ్దాలు కాలంగా దగ్గరలో సేవలు చేస్తున్న మత గురువులు కోరినట్లు పార్టీ అధ్యక్షుడు డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఇక్కడకు రావాలని మేమూ ఎదురుచూస్తున్నాం. పార్టీ పెద్దలు చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, మౌనిష్, బాలు అశోక్ ఓడూరు, కోవూరు ప్రతాప్ కుమార్, హరీష్ కుమార్, బన్నీ, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహన రంగంలో హోండా కంపెనీ ప్రసిద్ధి







## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 7)** ఒంగోలులోని మంగమూరు రోడ్డు జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హోండా షోరూంను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్లకు షోరూం అధినేత మాదాల గౌతం, చెన్నుపాటి శ్రీనివాసరావు స్వాగతం పలికారు. అనంతరం షోరూంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభించిన షోరూంలో పలు విభాగాలను ఎమ్మెల్యే దామచర్ల వీక్షించారు, అనంతరం దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ ద్విచక్ర వాహన రంగంలో హోండా కంపెనీ ప్రసిద్ధి చెందిందన్నారు. వాహనదారులకు మెరుగైన సేవలు అందిస్తూ హోండా షోరూం మంచి ప్రజాదరణ పొందాలని



ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షోరూం సిబ్బంది ఎమ్మెల్యే దామచర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాయనేని ధర్మ, బండారు మదన్, టిడిపి మహిళా నాయకురాలు రావుల పద్మజ, డాక్టర్ దంత వైద్య నిపుణులు నామినేని కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం నాణ్యత పెంచాలి

### ఆర్ఎస్‌యూ జిల్లా రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు ఈదుపల్లి నాగరాజు






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 7)** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం నాణ్యత పెంచాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఒంగోలు నందు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు ఈదుపల్లి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్నం భోజనం నాణ్యత పెంచాలని జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో అయితే ఉడికి ఉడకని అన్నం, నీళ్ల చికెన్ చార్వాతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉడకని అన్నం. నీ సువాసన గుడ్డు తినడం వలన విద్యార్థికి కడుపునొప్పి వచ్చి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు స్పష్టంగా చూసుకున్నట్లయితే ప్రతి పాఠశాలలో 100 శాతంలో 30 శాతం మంది విద్యార్థులు ఇంటి నుంచి క్యారియర్ తెచ్చుకోవడం జరుగుతుందన్నారు. దీనిపైన జిల్లా విద్యాశాఖ అధికారి డీ ఈ ఓ దృష్టి పెట్టి మధ్యాహ్న భోజనం పథకం కింద వంట చేసే వాళ్లందర్నీ పిలిపించి మందలించాలని,వారు డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి పట్టించుకోని ఎడల జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు అందరినీ ఏకం చేసి విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యు నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పరుచూరు అవినాష్, తెల్ల వర్షిత్, షేక్ రియాజ్, నాని, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభంగా రొట్టెల పండుగ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 7)** నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బారాషాహీద్ దర్గా వద్ద రొట్టెల పండగ ఏర్పాట్లను సంబంధిత వివిధ శాఖల అధికారులతో కలసి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నగర మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ పరిశీలించారు. రొట్టెల పండగకు సంబంధించి ఎప్పటికప్పుడు నిత్యం కూడా స్థానిక ముస్లిం పెద్దలతో కలసి పర్యవేక్షించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచించారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. వీలైనంత త్వరగా వచ్చే నెల 12వ తేదీ లోపల పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పూర్తీ చేస్తామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. రొట్టెల పండుగను పూర్తీ స్థాయిలో మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అధికారుల సహకారంతో విజయవంతం చేస్తామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# విశ్వబ్రాహ్మణ సంఘం సర్వజన మహా సభ

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జులై 7)

మండలంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సర్వజన మహాసభ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. పార్టీలో పనిచేసిన విశ్వబ్రాహ్మణులకు నామినేట్ పదవులు ఇవ్వాలని కోరారు. అదే విధంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అనంతరం మండల సభ్యుల అభిప్రాయాల మేరకు మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా వాగు మడుగు నారాయణ చారి, ప్రధాన కార్యదర్శి సోడా శివ బ్రహ్మచారి, కోశాధికారిగా పాలూరి శ్రీనివాస చారి, గౌరవ అధ్యక్షులుగా పోతురాజు వీరబ్రహ్మం, సలహాదారుడుగా ఆకు మల్ల నాగబ్రహ్మం, సోడా మేఘనాదం, వర్కింగ్ ప్రెసిడెంట్గా అచ్చయ్య, చంద్రశేఖర ఆచారి రాజబాబు, పదిమంది కార్య సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం అధ్యక్షుడు వాగు మడుగు నారాయణ చారి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కనిగిరి అధ్యక్షులు ప్రకాష్ రావు, రాష్ట్ర కార్యదర్శి బ్రహ్మానందం, జిల్లా కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శి నిమ్మకురి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.



# నేడే దివంగతవైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

## కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
## కందుకూర్ రోడ్డు జంక్షన్ వద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
## మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 7)

ఆరోగ్యశ్రీ ప్రధాత రైతు బాంధవుడు అన్ని వర్గాల ప్రజలకు సుప్రసిద్ధుడు అందరివాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమం సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని కందుకూరు రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న ఆయన విగ్రహం వద్ద సోమవారం నాడు మండల పరిధిలోని కార్యకర్తలు నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని మాజీ మంత్రివర్యులు కొండపి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆదివారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించినాడు అంటే ఇప్పటికీ ప్రజలకు నమ్మశక్యముగా లేదని ఆయన అన్నారు. అంతేగాక అప్పట్లో ఆయన ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలి సంతకం రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిన విషయంపై ఆయన మొట్టమొదటిసారి విద్యుత్ ఫైలు పై సంతకం చేసి ఉచితంగా తొమ్మిది గంటల కరెంటు రైతులకు అందించిన ఘనత ఎప్పటికీ రైతులు మర్చిపోలేరని సురేష్ తెలిపారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం ఉచితముగా ప్రవేశపెట్టి వేలకు వేలాదిమంది



లక్షలాది కుటుంబాల్లో వెలుగును నింపిన గొప్ప మహోన్నత నేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కిందని మాజీ మంత్రి సురేష్ తెలిపారు.

అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ పథకం చేపట్టి బాల బాలికలకు సంబంధించిన ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున లక్షలాదిమంది పిల్లలకు ఫీజు రీయింబర్స్మెంట్ పలకడం కింద డబ్బులు తమ అకౌంట్లోకి వేసి కార్పొరేట్ స్కూల్లో కూడా ఉచితంగా విద్యను అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి దక్కిందని సురేష్ అన్నారు. ఏది ఏమైనప్పటికీ తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంబంధించిన గొప్ప సేవా కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా పేద,బడుగు, బలహీన,మధ్య తరగతి కుటుంబాల ప్రజలకు ఆ రోజు నుంచి ఈరోజు వరకు వైయస్సార్ కుటుంబం ప్రజలకు ప్రజాసేవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రథమ స్థానంలో మాజీ మంత్రి సురేష్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు వచ్చి సోమవారం నాడు కందుకూరు జంక్షన్ వద్ద వైయస్సార్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి సురేష్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఈ సమస్యతో బాధపడేవారు పాలు అస్సలు తాగొద్దు..




దాటాక పాలు తాగడాన్ని మానేయడం మంచిదని అంటారు. మరి ఇందులో నిజమెంతో తెలుసుకోండి.

**పిల్లలకి..**పిల్లలకి పెద్దల కంటే కాస్త కాల్షియం అవసరం. ఎదిగే పిల్లలకి ఎముకలు, దంతాలు పెరుగుతుంటాయి. వాటి కాల్షియం అవసరాలు మారుతుంటాయి. అందువల్ల, చర్మం కోసం పాలు, పాల ఉత్పత్తులు పెద్దవారికంటే పిల్లలకి చాలా అవసరం.

**గోల్డెన్ మిల్క్ ఇలా తయారు చేసుకోండి..??**

**పాలతో పాటు..**కాల్షియం కేవలం పాల నుంచి మాత్రమే దొరుకుతుందనుకోవడం చాలా తప్పు. మనం అనేక ఇతర ఆహార పదార్థాల నుండి కాల్షియం పొందొచ్చు. మీరు మీ రోజువారీ ఆహారంలో కాల్షియం ఎక్కువగా ఉండే ఆకుకూరలు, ఆకుకూరలు, ప్లాంట్ బేస్డ్ మిల్క్, చేపలు, బోన్ సూప్ వంటివి తీసుకుంటే మీరు పాలు, పాల ఉత్పత్తుల పరిమాణాన్ని తగ్గించుకోవచ్చు.




**ఎవరు తీసుకోవద్దు..**లాక్టోస్ అలర్జీ ఉన్నవారు పాలు, పాల పదార్థాలను పూర్తిగా తీసుకోవద్దు. బదులుగా, మీరు మీ రోజువారీ ఆహారంలో కాల్షియం ఎక్కువగా ఉండే ఇతర కూరగాయలు తీసుకోవచ్చు.

**ఎక్కువగా వద్దు..**పాలు, పాల ఉత్పత్తులని తక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. పాలు, పాల ఉత్పత్తుల్లో శక్తివంతమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ, ఎక్కువగా తీసుకుంటే సంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది. కొలెస్ట్రాల్ సమస్యలున్నవారు పాలు, పాల ఉత్పత్తులని పరిమాణాన్ని తగ్గించడం మంచిది.

**ఎంత తీసుకోవడం..**ఓ వ్యక్తి వారి ఆరోగ్య పరిస్థితులు, వయసు, శారీరక స్థితి, వర్కౌట్ని బట్టి తీసుకోవాల్సిన పాల పరిమాణం మారొచ్చు. దీని కోసం మీరు పోషకాహార నిపుణుడిని, డాక్టర్ని సంప్రదించండి.

**పాల బదులు..**ఎక్కువగా పాల ఉత్పత్తులని తీసుకోవద్దనేవారికి, అదే పోషక విలువలున్న కొన్ని ఫుడ్స్ తీసుకోంచ్చు. ఇందుకోసం పాలకి బదులు ప్లాంట్ బేస్డ్ సోయా మిల్క్, బాదం మిల్క్, ఓట్ మిల్క్ వంటి ఆల్టర్నేటివ్స్ ట్రై చేయొచ్చు.



# గోధుమ రొట్టె కంటే జొన్న రొట్టెలు ఎందుకు మంచివంటే..

బరువు తగ్గాలని చాలా మంది అన్నం బదులు రొట్టెలు తింటున్నారు. అయితే, వీటిలో ఏవి హెల్దీనో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఇందులో భాగంగా చాలా మంది గోధుమ రొట్టెలు, జొన్న రొట్టెలు చేస్తుంటారు. ఈ రెండింటిలో ఏవి ఆరోగ్యానికి మంచిదో తెలుసుకోండి.

**జొన్నలు..**మొక్కజొన్నలో విటమిన్స్, ఖనిజాలు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. మొక్కజొన్నల్లో 100 గ్రాములకి 10 నుంచి 12 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది కండరాలను బలంగా చేస్తుంది. అదే విధంగా, మొక్కజొన్నలో నియాసిన్(విటమిన్ బి3), థయామిన్(విటమిన్ బి1), రిబోఫ్లేవిన్(విటమిన్ బి2) వంటి బి కాంప్లెక్స్ విటమిన్స్ ఉంటాయి. ఇవన్నీ శక్తిని పెంచుతాయి. జీవక్రియ నాడీ పనితీరుని మెరుగ్గా చేస్తాయి. వీటితో పాటు చర్మం, దృష్టిలోపాల్ని దూరం చేస్తాయి.

అన్నం, చపాతీల్లో బరువు తగ్గేందుకు ఏవి బెటర్..??

**జొన్నలతో లాభాలు..**జొన్నల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల రక్తానికి ఆక్సిజన్ని సరఫరా చేస్తుంది. దీంతో పాటు పొటాషియం ఉంటుంది. ఇది గుండె పనితీరుకి మంచిది. అదే విధంగా ఎముకల్ని బలంగా చేస్తుంది. ఇందులోని ఫైబర్ జీర్ణక్రియని సులువుగా చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలని కంట్రోల్ చేస్తుంది. అంతేకాకుండా బరువు కంట్రోల్ చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా వాపుని తగ్గిస్తుంది. దీంతో పాటు ఇమ్యూనిటీ పవర్ని పెంచుతుంది. కాబట్టి, జొన్నల్ని మీ డైట్లో కచ్చితంగా చేర్చుకోండి.



**గోధుమలతో పోలిస్తే..**గోధుమలతో పోలిస్తే జొన్నలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ని కలిగి ఉంటాయి. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయిలని నెమ్మదిగా పెంచుతాయి. ఇవి షుగర్ని కంట్రోల్ చేయడంలో, రక్తంలో షుగర్ లెవల్స్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి.

**బరువు కంట్రోల్..**ఎక్కువ ఫైబర్ ఉన్న జొన్నల్ని తీసుకుంటే బరువు తగ్గుతారు. ఇది కడుపు నిండుగా మారేలా చేస్తుంది. కేలరీలు తక్కువగా తీసుకునేలా చేస్తుంది. జొన్నల్లోని పోషకాలు ఎముకలు, దంతాలని బలంగా మారుస్తాయి.

**గుండెకి మంచిది..**జొన్నల్లో యాంటీ ఆక్సిడెంట్స్, ఫైటో కెమికల్స్ ఉన్నాయి. ఇవి వాపు, కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. గుండె సంబంధిత సమస్యల్ని దూరం చేస్తుంది.

**ఎలా తయారు చేయాలి..**ముందుగా జొన్ని పిండిలో కొద్దిగా ఉప్పు వేడిని వేసి మెత్తగా కలపండి.

దీనిని ముద్దలా తీసుకుని చేత్తోనే రొట్టెల్లా చేయాలి.

తర్వాత దీనిని మెల్లిగా ప్యాన్పై వేసి ఓ క్లీన్ తడిగుడ్డతో రొట్టెలని అద్దుకుంటూ కాల్చండి.

దీనిని వేడివేడిగా తింటే చాలా బాగుంటుంది.









On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com